ఉప్పొంగిన వాగులు.. మత్తడి దూకిన చెరువులు 8
6 వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం


నిండుగా ప్రవహిస్తున్న వేములవాడ మూలవాగు


తంగళ్లపల్లి సంద్రవాగులో వరద నీరు


మత్తడి దూకుతున్న చందుర్తి మండలం లొడ్ చెరువు

విస్తారంగా వర్షాలు

- మూడు రోజులుగా కురుస్తున్న వాన
- జిల్లాలో స్తంభించిన జనజీవనం
- చెరువుల్లోకి చేరుతున్న వరదనీరు
- మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లోకి పెరిగిన ఇన్‌ఫ్లో

సిరిసిల్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): అల్పపీడన ప్రభావంతో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు జీవం పోసినట్లైంది. మరోవైపు ముసురుతో కూడిన వర్షం కురుస్తుండడంతో జనజీవనం స్తంభించింది. ఆదివారం కూడా ముసురుతో కూడిన వర్షం కొనసాగింది. జిల్లాలో శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 45.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రుద్రంగిలో అత్యధికంగా 71 మిల్లీ మీటర్ల వర్షం నమోదవగా వేముల వాడలో 61.5, చందుర్తి 60.8, వేములవాడ రూరల్ 51.1, బోయినపల్లి 45.0, సిరిసిల్ల 42.4, కోన రావు పేట 45.1, వీర్నపల్లి 51.5, ఎల్లారెడ్డిపేట 38.5, గంభీరావుపేట 25.8, ముస్తాబాద్ 30.2, తంగళ్లపల్లి 39.8, ఇల్లంతకుంటలో 30.1 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం ఎడతెరిపి లేకుండా కురి సింది. సిరిసిల్లలో సాయంత్రం వరకు 11.5 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- హెల్ప్‌లైన్ ఏర్పాటు
- కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా

జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల సౌకర్యార్థం హెల్ప్‌లైన్ నంబరు 9398684240 ఏర్పాటు చేశామని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లకుండా ఉండాలని చెరువులు నిండి ఉన్న దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కల్వర్టులు, రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని అన్నారు. చెరువులు, ప్రాజెక్టుల నీటి మట్టాలను పర్యవేక్షించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సిరిసిల్లలోని లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు ఉంటే హెల్ప్‌లైన్‌కుసూచించారు.

పొంగుతున్న వాగులు, ప్రాజెక్ట్‌ల్లోకి నీరు

జిల్లాలో రోజంతా ముసురుతో కురుస్తున్న వర్షానికి ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఆదివారం సెలవుదినం కావడంతో రోడ్లపైకి జనం రాకపోవడంతో స్థంభించిపోయింది. జిల్లాలో పలుచోట్ల ఒర్రెలు పొంగి పొర్లుతున్నాయి చెరువులు, ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతోంది. మానేరు, మూలవాగు చెక్‌డ్యాంలు మత్తడి దూకుతున్నాయి. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లోకి 1870 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. అన్నపూర్ణ ప్రాజెక్ట్‌లోకి 25 క్యూసెక్కులు, ఎగువ మానేరు ప్రాజెక్ట్‌లోకి 35 క్యూసెక్కుల నీరు చేరుతోంది. జిల్లాలోని చెరువుల్లోకి నీళ్ల చేరడంతో జలకళ సంతరించుకుంటున్నాయి.


హన్మాజీపేట నక్కవాగులో వరద నీరు


మత్తడి దూకుతున్న వేములవాడ మల్లారం చెక్‌డ్యాం

ఆది శంకరాచార్యుల విగ్రహ ఏర్పాటుకు కృషి


ఫ్లెక్సీని చూపుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, జూలై 21: వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో విశ్వ గురుసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆది శంకరాచార్యుల విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ట్రస్టు సభ్యులకు హామీ ఇచ్చారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ట్రస్టు సభ్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఎకరాల స్థలంలో 108 అడుగుల ఆది శంకరాచార్యుల విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గురువులు నేర్పిన విద్యతో అభివృద్ధిలోకి వచ్చిన వారు వారిని మర్చిపోకూడదన్నారు. విశ్వగురువుగా పేరుగాంచిన ఆది శంకరాచార్యుల విగ్రహ ఏర్పాటు చేసి పూజించాలన్నారు.

కవి జూకంటి జగన్నాథంకు సన్మానం


జూకంటిని సన్మానిస్తున్న రచయితలు

సిరిసిల్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సాహితీవేత్త జూకంటి జగన్నాథం ప్రతిష్టాత్మకమైన అభ్యుదయ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్య సాహిత్య పురస్కారాన్ని అందుకుంటున్న సందర్భంగా ఆదివారం సిరిసిల్లలోని మానేరు రచయితల సంఘం, సిరిసిల్ల సాహితీ సమితి, జిల్లా రచయితల సంఘం, తెలంగాణ రచయితల వేదిక, ప్రతినిధులు సన్మానించారు. ఎన్‌టీవీ సంపాదకుడు డాక్టర్ పత్తిపాక మోహన్, మానేరు రచయితల సంఘం కార్యదర్శి అడెపు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బూర దేవానందం, చిటికెన కిరణ్, అంకారపు రవి, గుండెల్లి వంశీ, దూడం గణేష్, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి, రచయితల వేదిక అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి పాకాల శంకర్‌గౌడ్ అభినందనలు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట : ప్రముఖ కవి జూకంటి జగన్నాథంకు దాశరథి పురస్కారం ప్రకటించడంపై తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు వాసరవేణి పర్శరాములు ఆదివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సాహిత్య రంగంలో మూడు దశాబ్దాలుగా జగన్నాథం విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఇల్లంతకుంట, జూలై 21:మండలంలోని పెద్దలింగాపూర్, ఇల్లంతకుంటకు సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వినయ్‌కుమార్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పెద్దలింగాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ, ఇల్లంతకుంట మండలపరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రైతు బీమాకోసం సంప్రదించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, జూలై 21 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా కోసం అర్హులైన రైతులు వ్యసాయాధికారులను సంప్రదించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. వ్యవసాయశాఖ రైతు బీమా - 2024 సంవత్సరానికి 1జూన్ 2024 వరకు పాస్‌బుక్ ఉండి 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయస్సుగల రైతులు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. అగస్టు 5లోగా ఏఈవోలకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. గతంలో బీమా ఉన్న రైతులు మార్పులు చేర్పులకు జూలై 30, 2024 వరకు అవకాశం ఉందని తెలిపారు.

వాడవాడనా బోనాల పండగ


సిరిసిల్లలో బోనాల సంబరాలు


వేడుకల్లో చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్


గంభీరావుపేటలో బోనాలతో వెళ్తున్న మహిళలు

సిరిసిల్ల జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం అమ్మవారి బోనాలతో జిల్లా కేంద్రం ఆధ్యాత్మికత వెల్లివెరిసింది. ఆదివారం సిరిసిల్లలో వాడవాడలా పోచమ్మ బోనాలు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల నృత్యాల మధ్య బోనాలతో పోచమ్మ దేవాలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యానగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి ఆధ్వర్యంలో బోనాల నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ లావణ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సాయినగర్‌లో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల జరుపుకున్నారు. కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మూన్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, అడ్‌హక్ కమిటీ కన్వీనర్ అగ్గిరాములు పాల్గొన్నారు. సిరిసిల్లలోని అభయాంజనేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బోనాల సంబరాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఇందిరా నగర్‌లో పోచమ్మకు బోనాలు సమర్పించారు. డప్పు చప్పులతో బోనాలను ఊరేగించి పోచమ్మ దేవాలయంలో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

వేములవాడ కల్చరల్: వేములవాడ మండలం చింతలఠాణ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో పోచమ్మ బోనాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుగా తరలి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మాజీ సర్పంచ్ రేగులపాటి రాణి, సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆర్సీరావు పాల్గొన్నారు.

గంభీరావుపేటలో మహంకాళి బోనాలు

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంలో మహంకాళి ఆదివారం అమ్మవారి బోనాలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ కల్చరల్, జూలై 21: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో గురు పౌర్ణమి సంద ర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం తెల్లవారు జామునే భక్తులు రాజన్న దర్శనం కోసం వర్షంలోనూ బారులుదీరారు. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు పార్వతీపరమేశ్వరులను దర్శించుకుకొని తరించారు.


రాజన్న దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు

రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

గురు పౌర్ణమి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకున్నారు.


శేషవస్త్రాలను అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్

స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఆలయ అధికారులు రాజన్న ప్రసాదాన్ని అందజేశారు.

స్వామివారిని దర్శించుకున్న ఎస్‌బీఐ జనరల్ మేనేజర్

రాజరాజేశ్వరస్వామిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర బారోర్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం, అధికారులు ప్రసాదం, ఆలయ చిత్రపటాన్ని అందజేశారు.

30 శాతం నిధులు కేటాయించాలి

ఇల్లంతకుంట, జూలై 21: శాసనసభలో మంగళవారం ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనీల్‌కుమార్ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేజీ టు పీజీ అని మోసం చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు


సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్

ఎల్లారెడ్డిపేట, జూలై 21: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, నారాయణపూర్, బండలింగంపల్లి, అల్మాస్‌పూర్, తదితర గ్రామాల్లో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. బాబాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని సత్సంగ సదనం, గొల్లపల్లి గీతా మందిరంలో శ్రీ కృష్ణం వందే జగత్ గురువు సభ్యులు, వేద పండితుడు రాచర్ల రఘురామశర్మ, హన్మండ్లుశర్మ, సత్సంగ సదనం అధ్యక్షుడు బ్రహ్మచారి లక్ష్మారెడ్డిలకు పాద పూజ చేసి సన్మానించారు. కార్యక్రమంలో రవీందర్‌శర్మ, వేణుమాధవ్‌శర్మ, మణికంఠ, గుండయ్యశర్మ, సంజీవరెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఈశ్వర్, కిషన్, వెంకటేశ్, రాంరెడ్డి, నర్సయ్య, నర్సింలు, అనిత, సుజాత, నిర్మల, మంజుల, విజయ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ కల్చరల్, జూలై 21 : వేములవాడ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలను గ్రామస్థులు, ఆలయ పాలకవర్గం సభ్యులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మార్కెండయనగర్, తిప్పాపూర్ సాయిబాబా ఆలయాల్లో శ్రీస్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శ్రీసాయిబాబా ఆలయంలో అర్చకులు ప్రభుత్వ విప్‌కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కాగా ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

ఇల్లంతకుంట: మండలంలోని పలు ఆలయాలలో గురపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. గురువు లేనిదే సమాజం మందుకు పోదన్నారు. సమాజంలో గురువుకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

వేములవాడ రూరల్: గురుపౌర్ణమి సందర్భంగా మండలంలోని హన్మాజీపేట సాయిబాబ ఆలయంలో భక్తులు బారులుదీరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సంఘ స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొండి రాజు నాయకులు చెన్నాడి శ్యామల గోవర్ధన్‌రెడ్డి, రంగు వెంకటేశం, బొడ్డు రాములు, సామ కవితతిరుపతిరెడ్డి, చిలుక ప్రభాకర్, బాలసాని శ్రీనివాస్, దశరథం, జైపాల్‌రెడ్డి, ప్రవీణ్, కైలాసం, నారాయణ, విజయ్, రాజేశం, భూమేశ్వర్, రవి, ప్రసాద్, వేణు, ప్రవీణ్, స్రవంతి, శారద తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆదివారం ఉదయం నుంచి భక్తులు బారులు దీరారు. గురుపౌర్ణమి సందర్భంగా సాయాబాబా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గట్ల మీనయ్య, ఎర్రం గంగనర్సయ్య, చెలుకల తిరుపతి, శ్యామ్‌రావు, గట్ల ప్రకాష్, ఎ. మల్లేశం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎల్లారెడ్డిపేటలోని సత్సంగ సదనంలో వేడుకలు







వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

సిరిసిల్ల రూరల్, జూలై 21: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, అప్పటి వరకు ఉద్యమం కొనసాగిస్తామని సిరిసిల్ల పవర్ లూం వస్త్ర పరిశ్రమ అనుబంధ పరిశ్రమల సమాఖ్య నాయకులు ప్రకటించారు. జేఏసీ అధ్వర్యంలో సోమవారం నుంచి చేపట్టనున్న రిలే నిరాహార దీక్షల పోస్టర్లను ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని వస్త్ర వ్యాపార సంఘం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు తాటి పాముల దామోదర్, ఆసాముల సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్, ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు పంతం రవి, కోడం రమణ మాట్లాడారు. నేతన్నలకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ఎనిమిది నెలలుగా నిర్లక్ష్యం చేస్తోందని, ఇప్పటివరకు దాదాపు 10 మంది మరమగ్గాల కార్మికులు ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యజమానులు, ఆసాములు మరమగ్గాలను తుక్కు కింద అమ్ముకుంటున్నారన్నా రు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు ఆందో ళనలు చేపడుతున్నట్లు చెప్పారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టే రిలే నిరాహార దీక్షను కార్మికులు, ఆసాములు, యజమానులు విజయవంతం చేయాలని కోరారు. పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడెపు భాస్కర్, కట్టెకోల లక్ష్మీనారాయణ, మండల సత్యం, బండారి అశోక్, గౌడ రాజు, ఏనుగుల ఎల్లయ్య, బూట్ల నవీన్, శ్రీరాం సత్యం, కోడం అశోక్, మండల బాలరాజు, గంగుల శ్రీనివాస్, శ్రీగాధ విష్ణు, అన్నల్‌దాస్ శ్రీనివాస్, సిరిమల్ల సత్యం పాల్గొన్నారు.



మాదిగలను అణచివేస్తున్న రేవంత్‌రెడ్డి

- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు


సమావేశంలో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

పెద్దపల్లిటౌన్, జూలై 21: మాదిగలను సీఎం రేవంత్‌రెడ్డి అణచివేస్తున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు విమర్శించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన మాదిగ శక్తి సదస్సులో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఒక్క మాదిగలనే కాకుండా బీసీలకు అందవలసిన రాజకీయ వాటాను దక్కకుండా చేస్తున్నాడన్నారు. మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓట్లేస్తే ముఖ్యమంత్రి అయ్యాక 80 లక్షల జనాభా కలిగిన మాదిగ జాతిని రాజకీయంగా రేవంత్ రెడ్డి బొంద పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో ఒక్క స్థానాన్ని కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. ప్రొఫెసర్ కాసీం మాట్లాడుతూ మాదిగలను విడదీయడానికి రాజకీయ నాయకులు కుట్రలు చేస్తారని, ఆ కుట్రలకు మాదిగలు బలి కావద్దన్నారు. సీనియర్ పాత్రికేయుడు విఠల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదిగలకు రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తవలసిన అవసరం ఉన్నదన్నారు. కేసీఆర్ మోసం చేసిండనే మాదిగలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలను అన్యాయం చేశాడన్నారు. హైకోర్టు అడ్వకేట్ శరత్‌కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగలకు న్యాయంగా దక్కవలసిన రాజకీయ రిజర్వేషన్లను వెంకటస్వామి కుటుంబమే తన్నుకు పోతోందని, దీనికి రేవంత్‌రెడ్డి సహకరించారని విమర్శించారు. సమావేశంలో తెలంగాణ మాదిగ శక్తి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పినపాటి రజిని, జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, నియోజక వర్గ అధ్యక్షులు తాళ్ళపెల్లి అంజయ్య, నాయకులు కొమ్ము ప్రవీణ్ బాబు, మడిపెల్లి మొగిలి, బోటుకు రమేష్ బాబు, అక్క పాక తిరుపతి, డాక్టర్ శరత్ బాబు, వివేక్ పటేల్, తాళ్ళ పెల్లి రమేష్, బానోత్ సంజీవ్ నాయక్, మీసాల సాయిలు, దీపక్, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరద

- ప్రాజెక్టులోకి 18,518 క్యూసెక్కుల నీరు

జగిత్యాల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ వరద నీరు పెరుగుతోంది. ఆదివారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 18,518 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 19.693 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 33.317 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కాగా మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 503 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 13.378 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 2.065 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

పాముకాటుతో యువతి మృతి

సైదాపూర్, జూలై 21: సైదాపూర్ మండలంలోని రాయికల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నల్లాని తండా గ్రామానికి చెందిన భర్మావత్ శిరీష(21) అనే యువతి పాముకాటుతో మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16న శిరీష వ్యవసాయ పనులకు వెళ్లింది. పొలం గట్టుపై నుంచి వెళ్తుంగా కాలుకి నల్ల తాచు పాము కాటు వేసింది. వెంటనే శిరిష స్థానికులకు తెలపడంతో స్థానికులు, కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందింది. శిరీష తండ్రి బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జన్ను ఆరోగ్యం తెలపారు.

బహుజనుల హక్కుల రక్షణ కోసం ఉద్యమిద్దాం

- భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్


అభివాదం చేస్తున్న మహేందర్, తదితరులు

వేములవాడ టౌన్, జూలై 21: రాష్ట్రంలో దళిత, బహుజన, గిరిజన, ముస్లిం మైనార్టీ హక్కుల రక్షణ కోసం ఉద్యమిద్దామని భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ అన్నారు. వేములవాడ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన భీమ్ ఆర్మీ ఆవిర్భావ సభ సందర్భంగా ముఖ్య అతిథిగా మహేందర్ హాజరై మాట్లాడారు. దళిత మైనార్టీల హక్కుల రక్షణ కోసం ఉద్యమిస్తూ అనేక పోరాటాలకు పిలుపునిచ్చి విజయాలు సాధించిన చరిత్ర భీమ్ ఆర్మీకి చెందుతుందని అన్నారు. స్వతంత్రం వచ్చి యేళ్లు గడుస్తున్న దళిత, బహుజన, మైనార్టీలు సామాజిక, ఆర్థిక, రాజకీయా అణచివేతకు గురివుతున్నారన్నారు. బహుజనులు రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తే ఈ అణచివేతకు అడ్డుకట్ట వేయవచ్చని భీఎం ఆర్మీ నిరంతరం ప్రజ పోరాటాలు చేస్తూ రాజ్యాధికారం అందించే దిశగా ఉద్యమిస్తుందని వివరించారు. భీమ్ ఆర్మీ ఉద్యమాల్లో విద్యార్థి యువకులు, మేధావులు బడుగు బలహీనవర్గాల వారంత బాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్‌కుమార్, నవీన్, అక్కనపల్లి శేఖర్, రాంజీ, దినేష్, ప్రదీప్, అరుణ్, సాగర్, రాజు, మహిపాల్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

తల్లి బాగోగులు చూసుకోని కుమారులు

- శిథిలావస్థలో ఉన్న ఇంటిలో వృద్ధురాలు

- కలెక్టర్‌కు కుమార్తె ఫిర్యాదు

కరీంనగర్ రూరల్, జూలై 21: ముసలితనంలో ఆలన పాలన చూడాల్సిన కన్న కొడుకులే పట్టించుకోక పోవడంతో ఆ వృద్ధురాలు అనాథగా మారింది. అధికారుల కథనం మేరకు కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలో కోట లచ్చమ్మ (80)కు నలుగురు కుమారులు, ఒక కుమార్తె. అందులో ఒక కుమా రుడు మృతి చెందాడు. శిథిలావస్థలో ఉన్న ఇంట్లో ఒంటరిగా ఉంటున్న లచ్చమ్మ శనివారం ప్రమాదవశాత్తు జారిపడగా కుమారులతో పాటు కుమా ర్తెకు స్థానికులు సమాచారం అందించారు. కుమార్తె మల్లవ్వ మాత్రమే తల్లి వద్దకు రాగా కుమారులు రాలేదు. లచ్చమ్మ పెద్ద కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా, రెండో కుమారుడు తన అత్తగారింటి వద్ద ఉంటున్నాడు. మూడో కుమారుడు నగునూర్‌లోనే వ్యవసాయం చేసుకుంటున్నాడు. నాలుగో కుమారుడు మృతి చెందాడు. దీంతో సోదరులు తన తల్లి బాగోగులు చూడలే దంటూ కలెక్టర్ పమెలా సత్పతికి కుమార్తె ఫిర్యాదుచేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం తహసీల్దార్ నవీన్, ఆర్ఐ వాస్తవిక్, బ్లూకోర్టు పోలీసులు లచ్చమ్మను చికిత్సకోసం కరీంనగర్ జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు.


వృద్ధురాలిని ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది











ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల నుంచి ఎడతెరిపిలేని వాన కురుస్తోంది. దీంతో చెరువులు నిండుకుండలా మారాయి. వాగులు మత్తడి దూకుతున్నాయి. రోడ్లు జలమయం కాగా ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై నిలిచిన వాన నీటిని డీఆర్ఎఫ్ సిబ్బంది తొలగించారు.


మత్తడి దూకుతున్న మానకొండూర్ మండలం దేవంపల్లి చెరువు


మత్తడి దూకుతున్న మూలవాగు చెక్‌డ్యాం


చిగురుమామిడి మండలం ఇందారం-కోహెడ మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు


కోతిరాంపూర్‌లో రోడ్డుపై నిలిచిన వరదనీటిని తొలగిస్తున్న డీఆర్ఎఫ్ సిబ్బంది


వడుకాపూర్ శివారులో హుస్సేన్‌మియా వాగు రోడ్యాంపై ప్రవహిస్తున్న వరద నీరు


పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో లోలెవల్ వంతెన వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఏసీపీ కృష్ణ


చందుర్తి మండలం తిమ్మాపూర్‌లో మత్తడి దూకుతున్న గార్ల కుంట

అంజన్న భక్తుల గిరిప్రదిక్షణ


భక్తులతో సురేష్ ఆత్మరామ్ స్వామిజీ

మల్యాల, జూలై 21: కొండగట్టు గిరిప్రదిక్షణను ఆదివారం చిలుకూరి బాలాజీ స్వామి శివాలయ ప్రధానర్చకులు సురేష్ ఆత్మరామ్ స్వామిజీ ఆధ్వర్యంలో అంజన్న భక్తులు చేశారు. ప్రతి పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంను 16వసారి నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తంగళ్లపల్లి, జూలై 21: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. ఆదివారం తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లె గ్రామ శివారులో వాగు నుంచి నేరెళ్లకు ఇసుక ను తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్లు సీజ్ చేశామని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు ఓనర్‌పై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక రవాణా సమాచారాన్ని సేకరించిన సిబ్బంది మల్లేశం, కిరణ్, సంపత్‌ను అభినందించారు.

బతుకమ్మ చీరల బకాయిలు ఎప్పుడిస్తరు?

- రెండేళ్లుగా పెండింగ్‌లో మూడు కోట్ల రూపాయలు
- బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న నేత కార్మికులు


మగ్గాలపై తయారు చేస్తున్న బతుకమ్మ చీరలు

గంగాధర, జూలై 21: కార్మికులకు ఉపాధి కల్పించడంతో పాటు ఆడబిడ్డలకు దసరా కానుకను అందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మచీరల బకాయిలు రెండేళ్లుగా నిలిచిపోయాయి. సుమారుగా మూడు కోట్ల రూపాయల బకాయిలు ఎప్పుడిస్తారని మగ్గాల కార్మికులు ఎదురు చూస్తున్నారు. మినీ సిరిసిల్లగా పేరొందిన గంగాధర మండల గర్షకుర్తిలో 16 వందల మగ్గాలపై వస్త్రాలను తయారు చేస్తారు. మగ్గాలపై మూడు వందల మంది ఆసాములు, ఐదు వందల మంది కార్మికులు ఆధారపడ్డారు. చేనేతను బలోపేతం చేయడానికి కార్మికులకు చేతినిండా పనికల్పించేందుకు గత ప్రభుత్వ బతుకమ్మ చీరల తయారిని గర్షకుర్తికి అప్పగించింది. 2022 సంవత్సరానికి 20లక్షలు, 2023 సంవత్సరానికి 34లక్షల మీటర్ల గుడ్డను ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చింది. వివిధ రంగులు, డిజైన్లతో బతుకమ్మ పండుగకు నెల రోజుల ముందుగానే అందించాలని అధికారులు తొందరపెట్టగా రాత్రి, పగలు పనిచేసి గడువుకన్నా ముందుగానే చీరలను అందించారు. చీరల తయారీ మూడు నెలల సమయంలో గర్షకుర్తిలో ఎక్కడ చూసినా సాంచల సప్పుడే వినిపిస్తుండేది, వాడవాడల బీములు నింపటోళ్లతో, చీరలను తీసుకెళ్లే ఆటోలతో సందడిగా ఉండేది. అయితే గత ప్రభుత్వ చీరల తయారి చేసిన ఆసాములకు రెండేళ్లుగా డబ్బులు ఇవ్వడం ఆగిపోయింది. చీరల తయారీ బిల్లులు అందించాలని కోరగా 30 శాతం అప్పటి ప్రభుత్వం అందించింది. మరింత రావాల్సి ఉండగా ఎన్నికల కోడ్ రావడంతో అధికారులు చేతులెత్తేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాకా ఏప్రిల్‌లో బిల్లులు అడగగా 40 శాతం మంజూరు చేసింది. ఇంకా 30 శాతం బిల్లులు రావాల్సి ఉంది. అయితే ఆసాములు కార్మికులకు అప్పులు చేసి జీతాలు ఇచ్చామని ప్రభుత్వం నుంచి బిల్లులురాక మగ్గాలు మూతపడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం చేనేత కార్మికులపై ప్రత్యేక చొరవ తీసుకుని మగ్గాలకు రావాల్సిన పాత బకాయిలు చెల్లించాలని వేడుకుంటున్నారు. సుమారుగా ఒక్క గర్షకుర్తికే 3కోట్ల బకాయిలు రావాల్సి ఉంది.

● రూ. 20 లక్షల వరకు రావాల్సి ఉంది

అలువాల తిరుపతి, ఆసామి గర్షకుర్తి



లక్షల మీటర్ల చీరలను అందించారు. చీరలు తయారు చేసిన వెంటనే డబ్బులు ఇస్తామని అధికారులు తొందర పెట్టి రాత్రీపగలు పనులు చేయించారు. రెండేళ్ల నుంచి నాకు రావాల్సిన రూ. 20లక్షల బిల్లు కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. ప్రభుత్వం స్పందించి బిల్లులు అందించి ఆదుకోవాలి.

మద్యం తాగేందుకు దోపిడీ

- ● బంగారు, వెండి గొలుసులతోపాటు ఐఫోన్ అపహరణ
- ● నిందితులను పట్టుకున్న పోలీసులు
- ● వివరాలు వెల్లడించిన డీఎస్పీ


నిందితుల అరెస్టు చూపుతున్న డిఎస్పీ రఘుచందర్

మల్యాల, జూలై 21: ఇద్దరు మిత్రులు మద్యం తాగేందుకు ఓ వ్యక్తి వద్ద దోపిడీకి పాల్పడి నగదు, బంగారు, వెండి గొలుసులతో పాటు ఐఫోన్ అపహరించగా నిందితుల ఊహాచిత్రాల ఆధారంగా పోలీసులు పట్టుకొని కోర్టులో హాజరుపరిచారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ ఈ మేరకు మల్యాల పోలీస్‌స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండలం రాజారానికి చెందిన గుర్రం వెంకటేష్, మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల విష్ణువర్దన్ మిత్రులు. నాలుగు నెలల క్రితం విష్ణువర్దన్ దుబాయి వెళ్లి వచ్చాడు. వచ్చాక దావత్ ఇవ్వాలని విష్ణువర్ధన్‌ను అడుగగా ఈ నెల 9న కొండగట్టుకు వచ్చి మార్గమధ్య లోని కొండగట్టు సమీపంలోని పెట్రోల్ బంక్ నుంచి క్వారీల వద్దకు వెళ్లే దారిలో ఇద్దరు మద్యం తాగారు. మరింత మద్యం తాగేందుకు డబ్బులు లేకపోవడంతో దొంగతనం చేసి తాగాలనుకున్నారు. అదే సమయంలో జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌కు చెందిన బండారి స్వామి కొడిమ్యాల మండలం నాచుపల్లికి వెలుతున్న క్రమంలో వెంకటేష్, విష్ణువర్దన్ స్వామిని కర్రలతో కొట్టి అతని మెడలో గల తులం న్నర బంగారు గొలుసు, మూడు తులాల వెండి బ్రాస్‌లెట్, రూ.3500నగదుతో పాటు ఐఫోన్ లాక్కొని పారిపోయారు. దొంగిలించిన వస్తువులను వెంకటేష్ తన ఇంటికి తీసుకెళ్లాడు. బాధితుడు ఇచ్చిన వివరాల ప్రకారం ఊహాచిత్రాలను రుపొందించి, సాంకేతికత ఆధారంగా మళ్లీ చోరీకి ఆదివారం స్కెచ్ వేస్తుండగా పోలీసులు వచ్చి ఇద్దరిని పట్టుకున్నారు. దొంగిలించిన వస్తువుల విలువ రూ.1.50లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద బంగారు, వెండి గొలుసులు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. సమావేశంలో సీఐ నీలం రవి, ఎస్సై నరేష్‌కుమార్, ఏఎస్సైలు మల్లారెడ్డి, కృష్ణ హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, బాష పాల్గొనగా కేసు త్వరితగతిన చేధించిన సీఐ, ఎస్సై, కానిస్టేబుల్లు రాజేందర్, సంతోష్‌లను డీఎస్పీ అభినందించారు.

వివాహిత ఆత్మహత్య

జగిత్యాలరూరల్, జూలై 21: మండలంలోని తిప్పన్నపేట గ్రామానికి చెందిన తూము సుమలత(36) అనే వివాహిత అప్పుల బాధ భరించలేక మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమలత భర్త బాలయ్య రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. భర్త చనిపోవడంతో కూలీ పనిచేసుకుంటూ సుమలత తన ఇద్దరు కూతుళ్లను పోషించింది. సంవత్సరం క్రితం తన పెద్దకూతురు వైష్ణవికి రూ. 10 లక్షలు అప్పుచేసి పెళ్లి చేసింది. అప్పటి నుంచి అప్పుతీర్చే మార్గం లేకపోవడంతో తరచూ బాధపడుతూ ఉండేది.

ఇదే క్రమంలో ఆదివారం ఉదయం సుమలత పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేయగా బంధువులు జగిత్యాల ఏరి యా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. సుమలత మృతితో బంధువుల రోధనలు మిన్నంటాయి. మృతురాలి తండ్రి పిట్ట రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెల్పూర్‌కు పొంచి ఉన్న ముంపు ముప్పు

- ● బ్యాక్ వాటర్‌తో యేటా మునుగుతున్న ఎస్సీ కాలనీ, సమీప గ్రామాలు
- ● వర్షం పడిన ప్రతీసారి సురక్షిత ప్రాంతాలకు తరలింపు

హుజూరాబాద్‌రూరల్, జూలై 21: మండలంలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న చెల్పూర్‌కు ముంపు ముప్పు పొంచి ఉంది. అటు అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో ప్రతియేటా ప్రజలు నరకాన్ని అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామంలోని పెద్ద, చిన్న చెరువుల బ్యాక్ వాటర్ మూలంగా ప్రతియేటా గ్రామంలోని ఎస్సీ కాలనీ, సమీప గ్రామాలు నీటమునుగుతున్నాయి.

● కలగానే మిగిలిన రిజర్వాయర్ నిర్మాణం..

గ్రామంలో 362 ఎకరాల్లో పెద్ద చెరువు, 285 ఎకరాల్లో చిన్న చెరువులు ఉన్నాయి. రెండు చెరువుల మధ్య లింక్ కెనాల్ గ్రామం మధ్యలో నుంచి ఉంది. రెండు చెరువులను కలిపి రిజర్వాయర్‌గా నిర్మిస్తామని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి మొదలుకొని నిన్నటి ఎన్నికల వరకు ప్రజాప్రతినిదులు హామీలు ఇచ్చారే తప్ప.. హామీ కార్యరూపం దాల్చడం లేదు. రిజర్వాయర్ నిర్మాణం చేపడితే సుమారు 15 గ్రామాల ప్రజలకు లాభం చేకూరే అవకాశం ఉంటుంది.

● వెంటాడుతున్న ప్రధాన సమస్యలు..

రెండు చెరువుల మధ్య గ్రామం మధ్యలో నుంచే వెళ్తున్న లింక్ కెనాల్ సరిగ్గా లేకపోవడంతో సెట్ బ్యాక్ వాటర్‌తో నిత్యం ఎస్సీ కాలనీ నీట మునుగుతుంది. లింక్ కెనాల్‌కు లైనింగ్ చేయిస్తే సమస్య తీరే అవకాశం ఉంటుంది. జూపాక గ్రామం వైపు ఒక మత్తడి, చెల్పూర్‌లో రెండు వైపుల మత్తడి ఉంది.

వానాకాలం మత్తడి ఎక్కువగా ఉంటే జూపాక-చె ల్పూర్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతాయి. ఒక వేళ పెద్ద చెరువు కట్ట తెగితే ఊరు మునిగిపోయే ప్రమాదం ఉంది. మత్తడిలపై వంతెన నిర్మిస్తే వానాకాలంలో కట్ట తెగితే సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది.


చిన్న చెరువు నుంచి డంప్ అవుతున్న వరద నీరు(ఫైల్)


ఎస్సీ కాలనీలో చుట్టుముట్టిన వరద నీరు(ఫైల్)

● నిర్మాణాలకు నోచుకోని తూములు..

దీనికి తోడు చెరువులకు సంబంధించిన తూములు సైతం నిర్మాణాలకు నోచుకోవడం లేదు. రెండు చెరువులకు సంబంధించిన లింక్ కెనాల్ గ్రామం మధ్యలోని ఎస్సీ కాలనీ గుండా వెళ్తుంది. వానాకాలంలో మాణిక్యాపూర్, నర్సింగాపూర్, కందుగుల గ్రామాల్లోని చెరువుల నీరు, హుజూరాబాద్ పట్టణ శివారులోని చిలుకవాగు వరద నీరు పెద్ద చెరువులోకి వస్తుంది. వరదను పెద్ద చెరువు నుంచి చిన్న చెరువులోకి డంప్ చేసే సమయంలో సెట్ బ్యాక్ వాటర్‌తో ఎస్సీ కాలనీ, సమీప గ్రామాల్లో ఇళ్లు నీటమునుగుతున్నాయి. ఫలితంగా ప్రతియేటా ఎస్సీ కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

● శాశ్వత పరిష్కారం చూపితే మేలు..

- నేరేళ్ల మహేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్, చెల్పూర్



గ్రామంలో ఎస్సీ కాలనీ పక్క నుంచి లింకె కెనాల్ వెళ్తున్న సమయం లో ప్రతియేటా వరద మూలంగా కాలనీ మునుగుతుంది. ఈ సమస్య తీరాలంటే వెంటనే పెద్ద, చిన్న చెరువులను కలుపుతూ రిజర్వాయర్ నిర్మాణం చేపడితే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలాగే రిజర్వాయర్ నిర్మాణం చేపడితే సుమారు 15 గ్రామాల ప్రజలకు లాభం చేకూరుతుంది.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

● బంగారం, నగదు అపహరణ

మల్యాల, జూలై 21: మల్యాల మండల కేంద్రంలో శనివారం అర్ధరాత్రి తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. పుప్పాల దేవయ్య అనే వ్యక్తి శనివారం ఇంటికి తాళం వేసి ఇదే గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. ఆదివారం తన ఫోన్‌లో ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిస్తుండగా ఇంటి ద్వారం తెరచి ఉండడం కనిపించింది. దీంతో అతను, బంధువులు వచ్చి పరిశీలించగా గుర్తుతెలియని వ్యక్తులు ద్వారం తాళం, గొళ్లెం పగులగొట్టి లోపలికి వెళ్లి ఇంట్లోని వస్తువులను అస్తవ్యస్తంగా పడేశారు. దీంతో దేవయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై నరేష్‌కుమార్ సంఘటన స్థలంలో క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌తో గాలించారు. బీరువాలోని రూ.43 వేల నగదుతో పాటు తులం బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన్నట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు

ఇల్లందకుంట ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

● రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి


రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

ఇల్లందకుంట, జూలై 21: ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయాభివృద్ధికి తనవంతు తప్పకుండా కృషి చేస్తానని హేటరో డ్రగ్స్ అండ్ ఫార్మసీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ మేరకు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోగా, ఆశీర్వచ మండపంలో ఎంపీ పార్థసారథిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఎంపీ పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ ఆలయానికి కావాల్సిన అభివృద్ధి పనుల గురించి ఈవో తన దృష్టికి తీసుకవచ్చారని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కార్యాలయం, ఆలయంలో రేకుల షెడ్డు నిర్మాణం, కొతపల్లి, మల్యాల గ్రామ శివారులో రెండు ఆర్చీల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కూడా ఆలయానికి సుమారు మూడు కోట్ల రూపాయలతో సాలారం, రాజగోపురం, బండ పరుపు, స్వామివారి కల్యాణానికి మండపం లాంటి పనులు తన సొంత ఖర్చులతో చేపట్టానని గుర్తు చేశారు. అదేవిధంగా ఆలయ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే తప్పకుండా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట సురేందర్‌రెడ్డి, సంపత్‌రావు, శీలం శ్రీనివాస్, మధు, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

నరసింహుని సన్నిధిలో భక్తుల రద్దీ


స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

ధర్మపురి, జూలై 21: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆషాఢ మాస పౌర్ణమి పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గోదావరి నదిలో చేరిన కొత్త నీటితో పుణ్య స్నానాలు ఆచరించారు. అక్కడి నుంచి భక్తులు నేరుగా లక్ష్మీనృసింహ స్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకున్నారు. స్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో నిలబడి ఆలయాల్లోకి ప్రవేశించారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కల్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు పంచోపనిషత్తులతో క్షీరాభిషేకం, నిత్య పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తి గీతాలతో ప్రతి ధ్వనించాయి. రాత్రి వరకు భక్తులు స్వామి వారలను దర్శనం చేసుకున్నారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు.

ధర్మపురి వద్ద గోదావరి వరద


ధర్మపురి వద్ద స్నానఘట్టాలు అనుకుని ప్రవహిస్తున్న గోదావరి నది

ధర్మపురి, జూలై 21: ధర్మపురి వద్ద గోదావరి నది వరద ఆది వారం పెరిగింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు నిండి పోయిన చెరువులు, కుంటలు, వాగుల ద్వారా ప్రవహిస్తున్న నీరు నదిలో చేరుతోంది. దీనికి తోడు కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువ గో దావరి నదిలోకి 14,333 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం గోదావరి నీటి ప్రవాహం పెరిగి ప్రజలు ఇబ్బం దులకు గురవుతున్నారు. ధర్మపురి వద్ద ఉసిరిక వాగు దాటి నీటి ప్రవాహం కొనసాగుతుంది. స్నానఘట్టాలు నీటిలో మునిగి పోయా యి. రాత్రి వరకు గోదావరి నది వరద మరింత పెరిగే అవకాశం ఉంది. సమీప గ్రామాలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమ త్తం చేశారు. వరద ప్రాంతాన్ని తహసీల్దార్ కృష్ణచైతన్య, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్ సందర్శించారు.

● కోటిలింగాల వద్ద..

వెల్గటూర్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోటిలింగాల వద్ద గోదావరి లోకి వరద నీరు చేరుతోంది. కడెం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 18227 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలడంతో గోదావరిలో నీటి మట్టం పెరుగుతోంది. గోదావరి లోకి వరద నీరు చేరుతుండడంతో పుష్కర ఘాట్ల వరకు నీరు చేరింది. గోదావరిలో వరద నీరు చేరి నీటి మట్టం పెతుండడంతో గొర్ల కాపర్లు, మత్స్యకారులు గోదావరి లోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గోదావరిలో పున్య స్నానాలు చేసే భక్తులు లోతు ప్రాంతానికి వెళ్ల వద్దని తహసీల్దార్ శేఖర్, ఎస్సై ఉమా సాగర్ హెచ్చరించారు. కాగా మండలంలో గత రెండు రోజులుగా ముసురు వాన పడుతోంది. దీనితో చెరువులు, కుంటల్లోకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది. మండలంలో ఆదివారం 61.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.


కోటిలింగాల వద్ద గోదావరిలో పుష్కర ఘాట్ల వరకు చేరిన నీరు

గద్దర్ ప్రథమ వర్ధంతి సభను విజయవంతం చేయాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

సిరిసిల్ల టౌన్, జూలై 21 : ప్రజాయుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో గద్దర్ వర్ధంతి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1న ఉదయం 11 గంటలకు సిరిసిల్ల పట్టణం వాసవి కల్యాణ మండపంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ జాతీయ కార్యదర్శ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి, అరుణోదయ సంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, గద్దర్ కూతురు వెన్నల గద్దర్ హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల రాములు, కాంగ్రెస్ పార్టీ చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25న న్యాయవాదుల పరస్పర సహకార పరపతి సంఘం ఎన్నికలు

సిరిసిల్ల క్రైం, జూలై 21: జిల్లా న్యాయవాదుల పరస్పర సహకార పరపతి సంఘం ఎన్నికలు ఈనెల 25న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి అయిల్నేని కిశోర్‌రావు ప్రకటించారు. ఆదివారం షెడ్యూల్ విడుదల చేశారు. ఈ సంఘంలో 12 మంది డైరెక్టర్‌లకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4 వరకు నామినేషన్‌ల స్వీకరణ, సాయంత్రం 4గంటలకు నామినేషన్‌ల పరిశీలన, 23న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు నామినేషన్‌ల ఉపసంహరణ ఉంటాయని పేర్కొన్నారు. ఇదే రోజు సాయంత్రం 3గంటలకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. 25న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు పోలింగ్, సాయంత్రం 4గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటాయని పేర్కొన్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు ఈనెల 30న పోలింగ్ నిర్వహిస్తున్నామని, అదే రోజు నామినేషన్‌ల స్వీకరణ, ఉపసంహరణ, పోలింగ్, ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారు.

జనసేన కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా

సిరిసిల్ల టౌన్, జూలై 21: దేశంలో ఎక్కడా లేని విధంగా పార్టీ కార్యకర్తలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన జాతీయ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని జనసేన గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పెంటల మహేష్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 28 వరకు తెలంగాణలో జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కొనసాగుతుందన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల ఆత్మహత్యలు బాధాకరమని, నేత కార్మికుల సమస్యలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం సభ్యత్వ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు ఎలగొండ సాయి, డబ్బ నరేష్, శివప్రసాద్, శ్రీకాంత్, రాజన్న, గణేష్, కృష్ణసాయి, సురేష్, మహేష్, వంశీ, సందీప్, తరుణ్, శివకుమార్, సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ఎల్లారెడ్డిపేట, జూలై 21: గ్రామాల్లో వానా కాలంలో ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆదివారం పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన ఉల్లి మహేశ్ సిరిసిల్లలో పార్టీలో చేరినట్లు తెలిపారు. మండల కేంద్రం శివారులోని రాపల్లివాగు వంతెనకు ఇరు వైపుల అప్రోచ్ పనులు చేయకపోవడంతో గుంతలు ఏర్పడి ప్రయాణీకులకు ఇబ్బందికరంగా మారిందని కేకే మహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సీసీ రహదారికి ఇరువైపుల మురుగు నీటి కాల్వ నిర్మాణ పనులను చేపట్టాలని కోరామని తెలిపారు. స్పందించిన కేకే మహేందర్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సకాలంలో శాశ్వత పనులను చేపట్టాలని సూచించారని తెలిపారు. వీర్నపల్లిలో మురుగు నీటి కాల్వ నిర్మాణానికి అంచనాలను రూపొందిస్తే ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించి నిధులు మంజూరుకు కృషి చేస్తానని స్పష్టం చేశారని పేర్కొన్నారు. నాయకులు గౌస్, లక్ష్మారెడ్డి, బాలకిషన్, దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్, కిషన్, బాలగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్సైని కలిసిన పద్మాశాలీ సంఘం సభ్యులు

ముస్తాబాద్, జూలై 21:ముస్తాబాద్‌ఎస్సై గణేశ్‌ను పట్టణ పద్మాశాలీ సంఘం సభ్యులు ఆదివారం కలిశారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందనలు తెలిపారు. సంఘం సభ్యులు బాలకిషన్, గూడూరు భరత్, ప్రభాకర్, ప్రశాంత్, అభి, తుమ్మ రాజేందర్, నందం, రాజేందర్, భూమేశ్ ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

కోనరావుపేట, జూలై 21 : కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ రైతులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో చేసిన రుణమాఫీ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. రైతులు సాసాల మల్లారెడ్డి, గుండెకర్ల ప్రసాద్, సంజీవరావు, శంకర్రావు, రాంరెడ్డి, నరసయ్య తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

రాయికల్ జూలై 21 : ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సమియోద్దీన్ అన్నారు. ఆదివారం మండ లంలోని మూటపల్లి గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సీజన ల్ వ్యాధులు రాకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన కలిపిం చాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యా. దులు రావన్నారు. వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి జ్వర సర్వే చేసి అవసరం ఉన్న వారికి డెంగ్యూ పరీ క్షలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సతీష్, వైద్యుడు అంజిత్‌రెడ్డి, ఎపి డాల మిస్ట్ వంశీ, సూపర్‌వైజర్ మురళీ, ఆరోగ్య సహాయకుడు భూమన్న సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పొంగిన వాగులు.. మత్తడి దూకిన చెరువులు



వేములవాడ మూలవాగులోని చెక్‌డ్యామ్



జలకళ సంతరించుకున్న లౌడి చెరువు



లౌడి చెరువు మత్తడిని పరిశీలిస్తున్న ఏఎస్పీ

వేములవాడ టౌన్, జూలై 21 : వేములవాడలో రెండు రోజులుగా ముసురుకు తోడు ఆదివారం భారీ వర్షం కురిసింది. వేములవాడలో 6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వర్షకాలంలో మొదటిసారి ఈ స్థాయిలో వర్షం కురువడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ మూలవాగు చెక్‌డ్యామ్‌లు మత్తడి దూకు తున్నాయి. కొనాయపల్లి చెరువు నుంచి వచ్చే కట్టుకాలువ మల్లారం రోడ్డువైపు నుంచి వచ్చే కాలువలు ఎస్‌ఆర్‌ఆం ఫంక్షన్‌హాల్ వద్ద కట్టు కాలువలో కలిసి మూలవాగులోకి వెళ్తున్నాయి అయ్యప్ప ఆలయం సమీ పంలోని నిమ్మఒర్రె సైతం పారడంతో ధికారులు అప్రమత్తమయ్యారు. వేము లవాడ-బోయినపల్లి వెళ్లే మార్గంలో గంజివాగు ప్రవాహించడంతో ముందస్తుగా ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, టౌన్ సీఐ వీరప్రసాద్ సిబ్బందిని అప్రమత్తం చేశారు

● వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి బస్టాండు సమీపంలో ఒక చెట్టు వర్షానికి కూలి రోడ్డుపై పడిపోయింది. ఆదివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి చెట్టు విరిగి రోడ్డుపై పడింది. రోడ్డుపై అడ్డుగ పడడంతో వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో చెట్టు విరిగిపడి సాయంత్రం 6 గంటల వరకు తొలగించక పోవడంతో వాహనదారులు, స్థానికులు మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డారు.

చందుర్తి : మండలంలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఒర్రెలు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని తిమ్మాపూర్‌లోని గార్ల కుంట, మల్యాలలో వెంగల చెరువు, మూడపల్లిలోని ఊర చెరువలు మత్తడి దుంకుతున్నాయి. ఇన్నాళ్లు బోసిపోయిన చెరువులు కొత్తనీటితో పరవళ్ల తొక్కుతున్నాయి. కురిసిన జడివాన పంటలకు ప్రాణం పోసింది. రైతాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. చినుకు రాలడం ఆగకపోవడంతో ఆదివారం రోజంతా ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు.

లౌడి చెరువు మత్తడిని పరిశీలించిన ఏఎస్పీ

మండలంలోని రామన్నపేట శివారులో మత్తడి దూకుతున్న లౌడి చెరువును వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆదివారం పరిశీలించారు. మత్తడి దూకుతున్న చెరువులు,నీటి ప్రవాహాల వైపు ప్రజలు వెళ్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌కు సూచించారు.

వేములవాడ రూరల్: మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని నక్కవాగు, మూలవాగు ప్రవహిస్తున్నాయి. హన్మాజీపేట నక్కవాగు ఉధృతి పెరగడంతో పోలీసులు ఆదివారం రాకపోకలను నిలిపివేశారు. పరిస్థితులను రూరల్ ఎస్సై మారుతి పర్య వేక్షించారు. మల్లారం వద్ద మూలవాగు ప్రవాహం పెరగడంతో మత్తడి దూకుతోంది.

ఎల్లారెడ్డిపేట: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి, బాకురుపల్లి, తదితర గ్రామాల శివారులోని వాగులు ఆదివారం ప్రవహిస్తున్నాయి. నీటి వనరుల్లోని ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎడతెరపకుండా కురుస్తున్న వర్షం వల్ల రహదారులపై నీరు పారుతోంది. ప్రజలు బయటకు వెళ్లకుండా ఇళ్లకే పరిమితమయ్యారు. వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వరి నాట్లు వేయడంలో రైతులు నిమగ్నమయ్యారు.

ప్రధాన రహదారిపై మురికినీరు

- వాహనదారుల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



సిరిసిల్ల ఇప్పలపల్లె చౌరస్తాలో రోడ్డుపై మురికి నీరు

సిరిసిల్ల రూరల్, జూలై 21 : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ శివారులోని ఇప్పలపల్లె చౌరస్తాలో సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రోడ్డుపై మురికినీరుతోపాటు వర్షపు నీరు చేరుతుండడంతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చౌరస్తాలోని ప్రైవేటు భవనంలో మహాత్మాజ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేశారు. హాస్టల్‌లో విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లకు ఏర్పాటుచేసిన పైప్‌లైన్‌ను రోడ్డుపైకి వదిలేశారు. దీనికితోడు ఆ భవనం పక్కనే ఉన్న పొలాలకు చెందిన నీళ్లతోపాటు మురికి నీరు సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రోడ్డుపై పారుతోంది. దీంతో స్థానిక దుకాణాదారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం ఆరోపిస్తున్నారు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా స్పందనలేదు

- సలేంద్రి వేణుగోపాల్‌యాదవ్, పెద్దూర్



సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రోడ్డులో ఇప్పలపల్లె చౌరస్తాలో మురికినీరు రోడ్డుపై పారుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్‌తోపాటు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. హాస్టల్ మరగుదొడ్లకు సంబంధించిన పైప్‌లైన్ రోడ్డుపైకి వదిలారు. వర్షం నీరుతో కలిసి పారుతుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

అసోసియేట్ ప్రొఫెసర్‌కు సన్మానం

కొడిమ్యాల, జూలై 21 : వరంగల్ ఎంజీఎం ఆసు పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై ఇటీవల కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియామకమైన మండల కేంద్రానికి చెందిన పర్లపల్లి జితెందర్‌ను ఆదివారం కొడిమ్యాల మండల ప్రైవేటు వైద్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.

గోల్డ్‌మెడల్ అందుకున్న విద్యార్థులు

కొడిమ్యాల, జూలై 21 : మండలంలోని వివిధ గ్రామాల్లో కరాటే నేర్చుకున్న 8 మంది విద్యార్థులు ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనపర్చిన ఈ విద్యార్థులు స్టేట్ కిక్ బాక్సింగ్ చాంపియన్ కమలాకర్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్స్‌ను అందుకున్నట్లు కోచ్ బరిగె లక్ష్మీరాజం తెలిపారు. కొంత కాలంగా మండలంలోని చెప్యాల గ్రామానికి చెంది బరిగె లక్ష్మీరాజం పాఠశాల మైదానంలో ఆసక్తి గల విద్యా ర్థులకు కరాటెలో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్‌ను, విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

మెట్‌పల్లి, జూలై, 21 : అధునిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పట్టుకోవడంలో మెట్‌పల్లి పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. పట్టణంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను ఆదివారం ఎస్సై చిరంజీవి యువకుడుకి అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ పట్టణంలోని ఇందిర నగర్ కాలనీకి చెందిన కుంట అజయ్ తన ఫోను పోగొట్టుకున్నట్లు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకోని సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్) అప్లికేషన్ ఉపయోగించి పోయిన సెల్ ఫోన్ వెతికి పట్టుకున్నామన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

కథలాపూర్, జూలై 21:మండలంలోని పోతారంలో ఆదివారం ప్రమాదావశాత్తు విద్యుదాఘాతంతో పాలెపు జల అనే మహిళా రైతుకు చెందిన గేదె మృత్యువాత పడింది. కొట్టంలో కట్టేసి ఉంచిన గేదెకు పక్కనే కిందికి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు తగలడంతో గేదె అక్కడిక్కడే మృత్యువాత పడింది. దీంతో రైతుకు రూ.50 వేల నష్టం సంభవించింది. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌పార్మర్‌కు కంచె వేయాలని ఏఈని కోరినట్టు మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ తెలిపారు. రైతుకు నష్టపరిహారం అందించాలని కోరారు.

ఫాంహౌస్ పాలన కాదు ప్రజాపాలన



సిరిసిల్లలో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్, జూలై 21 : ఫాంహౌస్‌లో కూర్చుండి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేయడం లేదని, ప్రజాపాలనను నిర్వహిస్తోందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల పటణం కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై నమ్మకంతో రేవంత్‌రెడ్డి నాయకత్వంను బలపరస్తూ తెలంగాణ ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తుంటే ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ నియంతృత్వ పాలనను చూసిన ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఏడు నెలల కాలంలో సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.30 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రూ.32 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తోందన్నారు. మొదటి విడత రూ.7వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. గ్రూప్స్, మెగా డీస్సీ ద్వారా ఉద్యోగాల నియామకం చేపడుతోందన్నారు. ఇక్కడి ప్రజాప్రతినిధి ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ ఉత్తరాలు రాస్తూ ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు ప్రవీణ్, కౌన్సిలర్ రవికుమార్, ఎంపీటీసీ రాము, పీసీసీ మాజీ కార్యదర్శి నర్సయ్య మాజీ కౌన్సిలర్లు ప్రభాకర్, దేవదాస్, జిల్లా నాయకులు శివప్రసాద్, భీమారం శ్రీనివాస్, కళ్యాణ్, కమలాకర్‌రావు పాల్గొన్నారు.

నేడు సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

తిమ్మాపూర్, జూలై 21:మండలంలోని ఎల్‌ఎండీ కాలనీలో మానకొండూర్ నియోజ కవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం ఆర్‌ఎఫ్ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల జారీ, దరఖాస్తుల విధానంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించి ఇక నుంచి సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరించాలని ఆదేశించారు. మానకొండూర్ నియోజకవర్గంలో సోమవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. దీంతో దరఖాస్తుదారులకు మేలు జరుగుతుందని, దరఖాస్తు నంబరును వెంటనే పొందే వీలు ఉంటుందని, దరఖాస్తుల పరిశీలన స్టేటస్ తెలుసుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు. సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తుల నమోదులో మానకొండూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలిచినప్పటి నుంచి ఇప్పటి వరకు 1,750 సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తులు నమోదయ్యాయని ప్రకటనలో పేర్కొన్నారు.

పరిశ్రమలను స్థాపించి ఉపాధి కల్పించాలి



ప్రారంభిస్తున్న కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్‌రావు

కరీంనగర్ టౌన్, జూలై 21: నలుగురికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పరిశ్రమలను స్థాపించాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ బి.నవీన్ కుమార్ పిలుపునిచ్చారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కేంద్రశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఐసీఏఐ కరీంనగర్, లఘు ఉద్యోగ భారతి సంయుక్త ఆధ్వర్యంలో వైశ్య భవన్‌లో ఎంఎస్ ఎంఈ ప్రజాసదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ మైక్రో (ఎంఎస్‌ఎంఈ) చట్టాలపై అవగాహన కల్పించారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్ సిహెచ్.రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తోందన్నారు.

అధ్వానంగా రహదారి



గుంతలమయమైన మంగళపల్లి రోడ్డు

కోనరావుపేట, జూలై 21 : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మంగళపల్లి ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. వాహనాలు వెళ్లడంతో గుంతల మయమైంది. కోనరావుపేట మండలం మంగళ పల్లె గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి తారు రోడ్డు నిర్మాణం కాకపోవడంతో వల్ల వర్షాలకు బురదమయమవుతోంది. ఏటా గ్రామస్థులు మరమ్మతు చేసుకుంటున్నారు. మూడు రోజులుగా కురుస్తుండడంతో హన్మాజీపేట నక్క వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో వాహనాలన్నీ మంగళపల్లి మీదుగా వెళ్లడంతో మంగళపల్లి రహదారి గుంతల మయంగా మారింది. వాహనదారులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించాలని, నిధులు మంజూరు చేసి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచాలి

జగిత్యాల అర్బన్, జూలై 21: జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్, కోరుట్ల పట్టణంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఇండ్లులేని నిరుపేదలకు పంచి ఇవ్వాలని సీపీ ఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్ట ణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం జిల్లా ముఖ్య కార్యకర్తల సమా వే శం నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగయ్య హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం టీఆర్‌న గర్ గు ట్ట వద్ద గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలపై దాడి చేసి, గుడిసె లు కూల్చి వేయడం దారుణం అన్నారు. వెనువెంటనే కూల్చిన గుడిసెల స్థా నంలో పేదలకు ఇంటినిర్మాణం చేసి వాటికి పట్టాలు ఇవ్వాలన్నారు. లేని యె డల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. గత, ప్రస్తుత పాలన కు తేడా ఏమీ లేదని నాగయ్య, విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ బా ధ్యులు లెల్లెల్ల బాలకృష్ణ, పుప్పాల శ్రీకాంత్, గర్వందుల రమేష్, వెంకటాచారి, చంద్రయ్య, సురేష్, చంద్రశేఖర్, రఫీక్, శేఖర్ తదితరులున్నారు.

గీత కార్మికుడిని ఆదుకోవాలి

కోనరావుపేట, జూలై 21 : తాటి చెట్టు పైనుంచి పడి గాయాలైన గీత కార్మికుడిని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల యూత్ అధ్యక్షుడు పల్లి శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు రాజశేఖర్ తాటిచెట్టు పైనుంచి పడగా తీవ్రగాయాలు అయ్యా యి. విషయం తెలిసి ఆదివారం పరామర్శించారు. గాయాలైన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సిరిసిల్లలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



ముస్తాబాద్‌లో..



వేములవాడలో..

సిరిసిల్ల రూరల్, జూలై 21:సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆకట్టుకుంది. 2010-11 విద్యాసంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గురుపౌర్ణమి సందర్భంగా సన్మానించారు. కౌన్సిలర్ కల్లూరిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 2008-09 పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు గడ్డి కుమార్‌యాదవ్, కదిరె నరేశ్, కదారి వెంకటేశ్, ఎండీ నజీర్, చాకలి శ్రీకాంత్, గణేశ్, కావటి రాజు, ఎండీ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ కల్చరల్: వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు నాంపల్లి సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి వరకు చదివిన వారంతో ఒక్క చోట చేరి సందడి చేశారు. చదువు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.